




# మనం
# ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 30 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 11


# పరిపాలనా సౌలభ్యం కోసమే నూతన సచివాలయం..

**లాంఛనంగా నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదగా ప్రారంభం..**

**– రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఐదవ అంతస్తులో మంత్రి పువ్వాడ ఛాంబర్**



**ఖమ్మం, ఏప్రిల్ 29(మనం బ్యూరో) :** దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండాలని, ప్రజా సంక్షేమం, నాణ్యమైన పాలనా అందించాలని యోచించిన ప్రభుత్వం నూతన సచివాలయంను నిర్మించిందని, ఆ మహత్తర ఘట్టం ఆదివారం ఆవిష్కృతం కానుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నిజం చేసేందుకు ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 22 ఏండ్ల అనతికాలంలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి మేరకు స్వరాష్ట్ర ఏర్పాటు లక్ష్యాన్ని సాధించడమే కాకుండా దేశానికే ఆదర్శంగా ప్రజా పాలనను అందిస్తూ ప్రగతి పథాన ముందుకు సాగుతున్నదని అన్నారు. ప్రజా పరిపాలలో నాణ్యత, స్పష్టత, పారదర్శకత ఉండాలని సంకల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు తరాలకు ఆదర్శంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ ఆదివారం ప్రారంభించు కోవడం రాష్ట్రానికే గర్వ కారణం అన్నారు.

**ఐదవ అంతస్తులో మంత్రి పువ్వాడ ఛాంబర్**

ముఖ్య మంత్రి కేసీఅర్ స్వీయ పర్య వేక్షణలో నిర్మితమైన పరిపాలనా సౌధం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని ఐదవ అంతస్తులో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఛాంబర్ కేటాయించారు. ఆదివారం రవాణా శాఖ నూతన కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆరవంతస్తులో ముఖ్యమంత్రి ఛాంబర్ ఏర్పాటు చేశారు.

# నాడు తుమ్మల కార్యదీక్షకు నిలువుటద్దం

**– నేడు సర్వాంగ సుందరంగా ప్రారంభానికి సిద్ధమైన నూతన సచివాలయం**





నాడు ఆర్అండ్‌బి మంత్రిగా తుమ్మల రూపొందించి ముఖ్యమంత్రికి అందచేసిన సచివాలయం నమూనా

**ఖమ్మం, ఏప్రిల్ 29(మనం బ్యూరో) :** దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణకు నూతన సచివాలయం అవసరమని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనకు నాడు ప్రతిరూపాన్ని ఇచ్చింది నాటి రోడ్లు భవనాల శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు. దశాబ్దాల నాటి పాత సచివాలయం పరిపాలన సౌలభ్యం కోసం ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో కేసీఆర్ మెదడులో మెదిలిన ఆలోచనను ఆదేశంగా శ్వీకరించిన తుమ్మల వెంటనే నూతన సచివాలయ ప్రతిరూపాన్ని అందించారు. 6- 9 - 2017 న ఖమ్మం కేంద్రంగా రాజప్రాసాదం లాంటి తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయ నమూనాను తుమ్మల పత్రికల సాక్షిగా ప్రజల ముందుకు తీసుకొచ్చారు. వాస్తు దోషం పేరిట రాష్ట్ర ప్రజల ధనాన్ని వృధా చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆనాడు ఎంతగా దుమ్మెత్తి పోసినా తుమ్మల వాటిని లక్ష్య పెట్టకుండా ఈ నమూనాను ప్రజల్లోకి తీసుకెళ్లి 2లో..

# మినీ స్టేడియం ప్రారంభం

**ప్రారంభించిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మూడు కోట్ల 40 లక్షల నిధులతో మినీ స్టేడియం**

**కల్లూరు ఏప్రిల్ 29(మనం న్యూస్) :** కల్లూరు మండల కేంద్రంలో మూడు కోట్ల 40 లక్షల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన మినీ స్టేడియంను శనివారం తెలంగాణ రాష్ట్ర క్రీడ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా కలెక్టర్ వి.పి.. గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలు, క్రీడాకారులు క్రీడాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించేలా ప్రతి క్రీడాకారుడు ఆ దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఆటల్లో నైపుణ్యం పెంపొందించుకొని మెరుగైన ప్రతిభను కనబరచాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేస్తుందన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం అందుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు, అధికారుల చొర్వతో ఒక సంవత్సరం లోనే మినీ స్టేడియం



ప్రారంభించుకోగాలిగమని, క్రియాశీలక పాత్ర వహించిన అధికారులను అభినందించారు. గతంలో కళాశాల స్థాయి క్రీడాకారులుకు స్టేడియం వారికే అవకాశం ఉండేది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రరాలు మాత్రమే కాకుండా నియోజక వర్గాలలో స్టేడియం నిర్మాణాలు చెప్పటిందని ఫుట్బాల్, వాలీబాల్, కోకో ఓపెన్ జిమ్ కబడ్డీ, బ్యాడ్మింటన్ టేబుల్ టెన్నిస్, చెస్, బాస్కెట్బాల్, అథ్లెటిక్స్ క్రీడాలకు అవకాశం 2లో..

## లోపలి పేజీల్లో...


**సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ**
ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్
2లో

**నేటి కానిస్టేబుల్ రాత పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు**
జిల్లాలో 12,156 మంది అభ్యర్థులు
పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్
2లో

**నేటి నుంచి 2 రోజుల పాటు వైఎస్ షర్మిల పర్యటన**
2లో

# నేటి కానిస్టేబుల్ రాత పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లాలో 12,156 మంది అభ్యర్థులు
## పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్



**ఖమ్మం, ఏప్రిల్ 29(మనం న్యూస్) :** జిల్లాలో ఆదివారం జరిగే స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్ తుది రాత పరీక్షలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి ఆద్వర్యంలో నిర్వహించనున్న తుది రాత పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా 150 మంది పోలీసు యంత్రాంగంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం నగర పరిసరాలలోని 21 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్న ఈ పరీక్షలకు 12,156 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 1:00 గంటల వరకు కొనసాగే పరీక్ష కేంద్రల పరిసర ప్రాంతాలలో ఎలాంటి మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, అడ్వర్టైజ్మెంట్, ట్రాఫిక్ ఆంతరాయం కాకుండా అయా పరీక్ష కేంద్రాలను ముందుగానే సందర్శించి స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైన భద్రత చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల లోపల వున్న జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లు మూసివేయాలని సూచించడం జరిగిందన్నారు. పరిక్ష జరిగే సమయంలో సంబంధిత పరిక్ష నిర్వహణ, పర్యవేక్షణ అధికారులు మినహా పరిక్ష కేంద్రంలోనికి ఎవరికి అనుమతి లేదని, పరీక్ష సమయానికి గంటముందే పరిక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 10.00 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని అభ్యర్థులు గ్రహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోనికి మొబైల్ ఫోన్లు ,ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు ఖచ్చితం అమలు చేయబడుతుందని పరీక్ష పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు చేతులకు గోరింటాకు మెహేంది వంటివి పెట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్రాత పరిక్షల సందర్భంగా అయా పరిక్ష కేంద్రాల వద్ద ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు ముందస్తు జాగ్రత్తల చర్యలలో భాగంగా144 సెక్షన్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. బందోబస్తు కోసం ఏసీపీలు -5, సిఐలు -10, ఎస్సైలు - 30, పోలీస్ ఫోర్స్ - 105 మందిని ఏర్పాటు చేశామని సీపీ వివరించారు.

# నేటి నుంచి 2 రోజుల పాటు వైఎస్ షర్మిల పర్యటన



**ఖమ్మం, ఏప్రిల్ 29(మనం బ్యూరో) :** వైఎస్సార్టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథ పాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో ఉదయం 11 గంటలకు రైతులను పరామర్శిస్తారు. ఆ తర్వాత 11. 30 గంటలకు కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామం లో పంట నష్టపోయిన రైతులను పరామర్శిస్తారు. 12.30 గంటలకు బోనకల్ మండలం లక్ష్మి పురం గ్రామంలో పర్యటించి మధ్యాహ్నం 1.30 కు ఖమ్మం నగరానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 3. 30 గంటలకు కామేపల్లి మండలం సాతనిగూడెం లో రైతుల పరామర్శ ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు రఘునాథపాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో రాత్రి బస చేయనున్నారు. మే 1న ఉదయం 9 గంటలకు బయలుదేరి 10 గంటలకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలోని సాయి గణేష్ నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మే డే వేడుకల్లో పాల్గొననున్నారు. 11 గంటలకు పాలేరు ఐకేపి ధాన్యం కొనుగోలు సెంటర్ సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు భోజనం అనంతరం హైదరాబాద్ వెళ్లనున్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

## ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 29(మనం న్యూస్):** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలసి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ శనివారం ఆవిష్కరించారు. మండలంలోని బేతుపల్లి గంగారం గ్రామంలో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తొలుత మంత్రి చేతుల మీదుగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ శిలాఫలకాన్ని, విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అందించిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో అలనాటి మహావీరుల



సేవలను భవిష్యత్ తరాలకి అందించేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో బైక్‌ను ఢీ కొట్టిన బస్సు

## - ముగ్గురికి తీవ్ర గాయాలు
## - ఎమ్మెల్యే వాహనంలో ఖమ్మం ఆస్పత్రికి తరలింపు



**తల్లాడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** మండల కేంద్రమైన తల్లాడ లో శనివారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీ కొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. సత్తుపల్లి నుండి ఖమ్మం వెళ్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రమాద స్థలం వద్ద ఆగి గాయపడిన వారిని తన వాహనంలో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. తల్లాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ఉన్నారు.

# 1న యూనిటీ ఆఫ్ మాల విస్తృత సమావేశం



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మే 1న అంబేద్కర్ భవన్‌లో జరుగనున్న యూనిట్ ఆఫ్ మాల జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని యూనిట్ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు కోరారు. గౌరవ సలహా దారులు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్షులు అంతా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి మోడల్ పరీక్షలు దోహదం

## డిసిపి సుభాష్ చంద్రబోస్
## విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఏఐఎస్ఎఫ్ పాత్ర హర్షణీయం
## ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు పోటు ప్రసాద్



**ఖమ్మం, ఏప్రిల్ 29(మనం న్యూస్) :** మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షలు విద్యార్థులు నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికితీయటానికి దోహదపడతాయని కమిషనర్ ఆఫ్ పోలీస్ సుభాష్ చంద్రబోస్ అన్నారు.ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష పేపర్ విడుదల కార్యక్రమా కృష్ణవేణి జూనియర్ కళాశాల లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఇటువంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంత ఉందన్నారు. బట్టి చదువులు మాని ఆలోచనతో కూడిన విద్యను అనుసరించాలన్నారు మానసిక ఒత్తిడికి లోను కాకుండా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు కష్టపడి ఇష్టపడి విద్యార్థులు చదువుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోషించవచ్చని ఆయన అన్నారు. నిత్యం పోరాటాలు ఉద్యమాలు విద్యార్థి సమస్యలపై నిర్వహిస్తూనే విద్యార్థుల ప్రతిభను ప్రతిభా పరీక్షల ద్వారా వెలికి తీయడం అర్షనీయమన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ , రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎనిమిది సెంటర్లో 1500 మంది విద్యార్థులు మోడల్ ఎంసెట్ రాశారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ , జిల్లా నాయకులు యువరాజు సతీష్ చందులాల్ శివ గోపి వెంకటేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మినీ స్టేడియం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

కల్పించిందని, క్రీడాకారులు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వ రరావు, జడ్.పి. టి.సి.అజయ్ కుమార్, ఎంపిపి.రఘు, సర్పంచ్ నీరజ, రెవిన్యూ డివిజన్ అధికారి సూర్య నారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా క్రిడల శాఖధికారి పరంధామరెడ్డి, సత్తుపల్లి పంచాయతీ రాజ్ ఇ.ఇ.చంద్రమౌళి, అర్ అండ్ బి.ఇ.ఇ.హేమలత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల కార్యదక్షతకు ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చేత ఆమోదింపజేశారు. శిథిలావస్థకు చేరుకున్న పాత సెక్రటేరియట్ లో అసౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని అంగరంగ వైభవంగా, నిజాం కాలం నాటి రాజ ప్రాసాదాలను తలదన్నేలా కనిపించే సరికొత్త సచివాలయ కార్యాచరణను నాడు తుమ్మల రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. అలా ఆ నాడు సర్కారు ఆమోదం పొంది అనేక అవధులు, అడ్డంకులను ఎదుర్కొంటూ నిర్మితమైన తెలంగాణ రాజ దుర్గమైన మన రాష్ట్ర సచివాలయం నేడు ప్రారంభానికి నోచుకోవడం ఎంతో గర్వకారణం. నాడు సీఎం విన్నపాన్ని ఆదేశంగా భావించి రోజుల వ్యవధిలోనే తుమ్మల నమూనాను తయారు చేసి ఇచ్చిన ఫలితంగానే ప్రభుత్వ పరంగా చకచకా పనులు ఆరంభం అయ్యాయి. నేడు రాష్ట్ర ప్రజలకు అంకితం కాబోతున్న సచివాలయ నిర్మాణం వెనుక తుమ్మల కృషి అనన్య సామాన్యమనే చెప్పవచ్చు.

# ఎన్నికలు సమీపిస్తున్న వేళ..

## దూసుకుపోతున్న కాంగ్రెస్, సీపీఎం
## – నిరాశ నిస్పృహలో పొంగులేటి వర్గం
## – వర్గ పోరుతో బీఆర్ఎస్ సతమతం



**భద్రాచలం, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ ప్రధాన పార్టీలన్నీ ప్రజా క్షేత్రంలో ప్రజలను తమ పార్టీలకు దగ్గర చేసుకునే పనిలో ఉన్నాయి. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక శాసనసభ్యుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య 2024 ఎన్నికల్లో రెండవసారి విజయం సాధించి కాంగ్రెస్ పార్టీకి ఈ నియోజకవర్గంలో తిరుగులేదు. అనే సంకేతాన్ని ఇవ్వాలని దృఢ సంకల్పంతో ఇప్పటికే నియోజవర్గం మొత్తం పర్యటిస్తూ ప్రజలకు దగ్గరగా చేరువవుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలాన్ని నెలకు మూడు, నాలుగు సార్లు పర్యటించి నాయకులు, కార్యకర్తలతో మీటింగులు ఏర్పాటు చేస్తూ తగు సూచనలు సలహాలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దశగా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధాలను విధానాలను గ్రామ, గ్రామాల్లో వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రజలకు మంచి జరిగిద్దని వివరిస్తూ తమ విజయానికి కావలసిన మార్గాలలో పయనిస్తున్నారు.

**క్యాడర్ ని సిద్ధం చేస్తున్న సిపిఎం....**

గతంలో భద్రాచలం నియోజకవర్గంలో సిపిఎం పార్టీకి బలమైన ఓటు బ్యాంక్ కలిగి ఉంది. గతంలో సిపిఎం పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్ర విభజన తర్వాత సిపిఎం కి పట్టు ఉన్న గ్రామాలు ఆంధ్రాలోకి వెళ్ళటం వారి విజయ అవకాశాలు సన్నగిలుతున్నాయి. ఈసారి ఎలాగైనా భద్రాచలం అసెంబ్లీ స్థానాన్ని సిపిఎం పార్టీ కైవసం చేసుకోవాలని ఆలోచనలతో ఇప్పటికే ఆ పార్టీ నాయకులు క్యాడర్ ను సిద్ధం చేస్తూ ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తుంది. ఇటీవల రాష్ట్ర నాయకత్వం కూడా భద్రాచలం నియోజకవర్గం పై దృష్టిపెట్టారు. బిఆర్ఎస్ పార్టీతో పొత్తుల భాగంగా భద్రాచలం అసెంబ్లీ స్థానం సిపిఎం పార్టీకే కేటాయించి అవకాశం ఉందని సంకేతాలు రావడంతో, రాష్ట్ర నాయకులు సైతం తరచుగా నియోజకవర్గంలో పర్యటిస్తూ విజయానికి కావలసిన ఏ ఒక్క మార్గాన్ని వదులుకోవడం లేదు.

**నిరాశ నిస్పృహలో పొంగులేటి వర్గం.....**

టిఆర్ఎస్ పార్టీలోంచి బయటకు వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంత వరకు ఏ పార్టీలో చేరేది స్పష్టం చేయకపోవడంతో అవర్గంలోని నాయకులు కార్యకర్తలు నిరాశ నిస్పృహలో ఉన్నారు. పొంగులేటి కాంగ్రెస్, బిజెపి పార్టీలో చేరతారని ప్రచారం కొన్ని నెలలుగా ఉంది .కానీ ఇప్పటివరకు ఏ పార్టీలో చేరకపోవడంతో ఆ వర్గం ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలను కలవలేని పరిస్థితి. వారు ఏ పార్టీ పేరు చెప్పాలో చెప్పలేని పరిస్థితి. ఏ పార్టీ తరఫున పోటీ చేసేది కూడా తెలియని పరిస్థితి ఇలా అన్నీ కలిపి పొంగులేటి వర్గంలో నాయకులు ,కార్యకర్తలు అయోమయంలో ఉండిపోయారు.

**వర్గ పోరుతో సతమతం అవుతున్న బిఆర్ఎస్.....**

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాని వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఆ పార్టీలో నెలకొన్న వర్గ పోరుతో నాయకులు తలలు పట్టుకుంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం చాలామంది పోటీ పడుతున్నారు. ఇప్పటివరకు అభ్యర్థి ఎవరు అనేది ఆ పార్టీ స్పష్టం చేయలేదు. దీంతో ఎవరికి వారే టిక్కెట్టు తనకే వస్తుందని వర్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇటీవల జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో ఆ విషయం స్పష్టంగా కనిపించింది. ప్రభుత్వ పథకమైన దళిత బంధు లో స్థానిక బిఆర్ఎస్ నాయకులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని నిరుత్సాహంతో ఉన్నారు. దానితోడు బిఆర్ఎస్ పార్టీ కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకున్నట్లు సంకేతాలు ఇప్పటికే వచ్చాయి. పొత్తులో భాగంగా భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ సీటు సిపిఎం కి కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయని సంకేతాలు ఆ పార్టీలో నాయకులు బలంగా విశ్వసిస్తున్నారు. ఇలా వర్గ పోరు, సీట్ కేటాయింపులు విషయంలో స్పష్టత రాకపోవడంతో నాయకులు ఎవరికి వారే యమునా తీరు అనే విధంగా ఉంది. కొన్ని రోజులు ఆగితే గాని భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ స్థానం ఎవరు గెలుచుకుంటారనేది తెలుస్తుంది. ప్రజా సమస్యలు, ప్రజలకు దగ్గరగా ఉన్న పార్టీని ప్రజలు ఆదరిస్తారు అనేది జగమెరిగిన సత్యం.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఏన్కూరు, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు ప్రారంభించారు. శనివారం మండల పరిధిలోని లచ్చగూడెం, మేడేపల్లి గ్రామాల పరిధిలో సొసైటీ సీఈవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతుబంధు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, వ్యవసాయ అధికారి ఏ.నరసింహారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు మాలోత్ భామన, విజయలక్ష్మి, రేపల్లెవాడ ఎంపిటిసి భూక్య లక్ష్మా, గుడ్ల వెంకటేశ్వరరావు, ఏర్పుల రాములు, లెనిన్, ఏఈఓ బాలకృష్ణ, నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియా 5వ ర్యాంకు



**ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** దేశ వ్యాప్తంగా శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెజొనెన్స్ విద్యార్థి టి. నిఖిల్ జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా 5వ ర్యాంకు ఖమ్మం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచి అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. జేఈఈ మెయిన్స్‌కు హాజరైన రెజొనెన్స్ విద్యార్థుల్లో 150 మందికి పైగా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు. వీరిలో అనేక మంది నిట్‌లలో సీట్లు సాధించగలిగే ర్యాంకులు పొందగలగటం విశేషం. వివిధ కేటగిరీలలో రెజొనెన్స్ విద్యార్థులు సాధించిన ర్యాంకుల వివరాలు టి. నిఖిల్ ఆల్ ఇండియా 5వ ర్యాంకు, బి. రాజేష్ ఆల్ ఇండియా 447, వై. భార్గవి ఆల్ ఇండియా 517, వి. సాయి అక్షయ్ ఆల్ ఇండియా 1139, ఎ. సచిన్ ఆల్ ఇండియా 2278, బి. ప్రవీణ్ తేజ ఆల్ ఇండియా 2279, ఎం. అభినయ్ ఆల్ ఇండియా 2945, బి. వాసు ఆల్ ఇండియా 2972, బి. ముఖేష్ ఆల్ ఇండియా 3800, బి. అశోక్‌కుమార్ ఆల్ ఇండియా 4773 వంటి మరెన్నో ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ విభాగంలో సుమారు 75 శాతం సక్సెస్ రేటు సాధించినట్లు డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఆర్. వి. నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# గ్రామ పంచాయతీకి శవపేటిక వితరణ



**ఏన్కూరు, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** ఏన్కూరు గ్రామపంచాయతీకి పార్థివదేహాలను ఉంచే శవపేటికను అమరనేని సుశీల–కృష్ణయ్య దంపతులు వితరణ చేశారు. ఈ మేరకు శనివారం పంచాయతీ కార్యాలయంలో పేటికను అందజేశారు. అమరనేని వీరమ్మ–చంద్రయ్య, అమరనేని రంగమ్మ జ్ఞాపకార్థంగా ఈ శవాపేటికను గ్రామపంచాయతీకి అందజేశారు. గ్రామంలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా శవాపేటికను వితరణ చేసిన సుశీల–కృష్ణయ్య దంపతులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.అశోక్, ఉప సర్పంచ్ వేముల రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, చందమామ నరసింహారావు, గుమ్మడేల్లి నాగేశ్వరరావు, గాంధీ, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో హార్వెస్ట్‌కు అగ్రశ్రేణి ర్యాంకులు

**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** 2023–24 విద్యా సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యనభ్యసించుటకు ఎన్.టి.ఏ. వారు నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2వ దఫా పరీక్షల్లో తమ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా ఎక్కువ సంఖ్యలో అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారని హార్వెస్ట్ కళాశాల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఈఈ మెయిన్స్ 2వ దఫా పరీక్ష ఫలితాలు శనివారం ప్రకటించారు. తమ కళాశాల విద్యార్థిని ఎల్. వెన్నెల జాతీయ స్థాయి 264వ ర్యాంకు సాధించడం (కేటగిరి) తమకెంతో గర్వకారణమన్నారు. కళాశాల నుండి 208 మంది రెండవ దఫా మెయిన్స్‌కు హాజరు కాగా 72 మంది అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారన్నారు.తమ విద్యార్థులు వివిధ కేటగిరీలలో ఎల్. ప్రహ్లాద్ 689వ ర్యాంకు, పి. లతాశ్రీ 1958వ ర్యాంకు, యు. మోహన్ సాయి 2347వ ర్యాంకు, టి. సౌమ్య 3024వ ర్యాంకు, టి. పఠానీ 3612వ ర్యాంకు, వి. దేదీప్య 1453వ ర్యాంకు, డి. మణిదీప్ 4395వ ర్యాంకు, కె. నవదీప్ 4777వ ర్యాంకు, టి. తరుణ్ గోపాల్ 4996వ ర్యాంకులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారన్నారు. కేటగిరీల వారీగా 5వ వేల లోపు 10 ర్యాంకులు సాధించారన్నారు. ఎస్టీ కేటగిరీలో ఎ. భానుప్రకాష్ 1575వ ర్యాంకు, బి. సనత్‌కుమార్ 1958వ ర్యాంకు, కె. నందిని 2112వ ర్యాంకు, ఆదిత్య 2644వ ర్యాంకు సాధించారన్నారు. జనరల్ ఇడబ్ల్యూఎస్ విభాగంలో 15 వేల లోపు 12 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించగా ఓబీసీ విభాగంలో 20వ వేల లోపు 7గురు ర్యాంకులు, ఎస్సీ కేటగిరీలో 3వేల లోపు ఇద్దరు, ఎస్టీ కేటగిరీలో 6గురు ర్యాంకులు సాధించడం హర్షణీయమన్నారు. శనివారం కళాశాల ఆవరణలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కృష్ణవేణి ఐఐటీ, మెడికల్ అకాడమీ ప్రభంజనం

**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభతో బెస్ట్ ర్యాంకులు సాధించి కృష్ణవేణి కళాశాల విద్యార్థులు మరోసారి విజయకేతనం ఎగురవేశారు. జాతీయ కోర్సు ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు బి. అరవింద్ 54, టి. నేహాశ్రీ 186, ఎస్.కె. సుభాని 280, టి. జనేషు 367, ఎస్. వెంకట సాయితేజ 472, టి. పవన్ 823, డి. మనోజ్ 897, పి. రవిశంకర్ 1201, బి. కళ్యాణ్ 1357, బి. కిరణ్ 1535, బి. బాబా 1596, జె. సోనీ 1957, పి. నిఖిలశ్రీ 2197, ఆర్. చంటి 2229, బి. యశ్విత 2864, కె. అనుశ్రీ 3143, బి. అమిత 3257, బి. మహేష్ 3363, జి. చైతన్య 3365, పి. అస్మిత 3593, బి. తులసి ప్రియా 3614, బి. శివరామకృష్ణ 4149, జి. దేవేందర్ 4187, బి. కార్తీక్ 4502, జి. సిసిరిబాబు 4556, జి. సిద్ధూ 4851 ర్యాంకులు సాధించారు. జాతీయ స్థాయి జేఈఈ మెయిన్స్ పోటీ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వర్‌రావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకాడమిక్ డీన్ శేఖరబాబు, అకాడమిక్ ఇన్‌చార్జ్ ఇ. వంశీకృష్ణ, ఏఓ నిరంజన్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



# యుద్ధ ప్రాతిపదికన మార్క్‌ఫెడ్‌లు ప్రారంభించాలి

## – నేటికీ పంట నష్టపరిహారం అందలేదు
## – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేదని తెలిపారు. ముఖ్య మంత్రి కేసీఆర్ హామీలు ప్రకటనలకే పరిమితం అవుతున్నా యని పేర్కొన్నారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టోయి ఉన్నారని ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చెల్లించడానికి జాప్యం ఏంటి అని ప్రశ్నించారు. అంతే కాకుండా వర్షాలతో దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పంట నష్ట సర్వేలో అవకతవకలు జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారని ప్రభుత్వం పక డ్బందీగా సర్వే నిర్వహించి అసలైన రైతులకు పరిహారం అందేలా చూడాలని ఆయన కోరారు. రైతన్నలకు దిగుబడి రాక,అకాల వర్షాలతో నానా ఇబ్బం దులు పడుతున్న రైతులు క్వింటా లుకు 400రూపాయల నుండి 500 రూపాయల రేటు తేడాతో ప్రవేటు వ్యాపారులకు అమ్మారని కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయక పోతే రైతులు నష్టపోతారని,ఆలస్యం అయిన కొద్ది దలారులకు మేలు చేకూర్చట మేనని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పొంగులేటికి మద్ధతుగా బీఆర్ఎస్‌కి రాజీనామాలు



**మధిర, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు, అభిమానులుగా ఉన్న వివిధ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు ,మాజీ మండల అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు , జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు గ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తమ అభిమాన నాయకుడిని పార్టీ నుండి తొలగించడంతో పార్టీలో ఉండలేమని రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.రాజీనామాలు చేసిన వారిలో డాక్టర్ కోటా.రాంబాబు– జిల్లా నాయకులు, మాజీ దిశా కమిటీ సభ్యులు, మధిర మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మి , సిద్ధినేనిగూడెం సొసైటీ అధ్యక్షులు కటికల సీతారామిరెడ్డి,
వంగవీడు ఎంపీటీసీ
అయిలూరి.రామకోటమ్మ, సిరిపురం ఎంపీటీసీ
నంద్రు.కుమారి, సిద్ధినేనిగూడ ఎంపీటీసీ
తోక.రాజరాజేశ్వరి, మధిర టౌన్ మాజీ అధ్యక్షులు
దేవిశెట్టి.రంగారావు, యన్నం కోటేశ్వరావు – రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు
వేమిరెడ్డి.లక్ష్మారెడ్డి (మాజీ ఎంపీటీసీ సిరిపురం),
వేమిరెడ్డి వెంకట్రావమ్మ – (మాజీ ఎంపీపీ మధిర),
యన్నం.రజనీ (మాజీ ఎంపీటీసీ జిలుగుమాడు),శీలం.వీరవెంకట రెడ్డి –( తెలంగాణ ఉద్యమకారులు, మధిర మార్కెటింగ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్),
తాంద్ర జ్యోతి (మాజీ– కౌన్సిలర్),
చావలి రామరాజు ( మాజీ సర్పంచ్ నాగవరప్పాడు),
బండి వెంకటేశ్వర్లు (మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగవీడు)
,సిరియాల వెంకటేశ్వర్లు (ఉపసర్పంచ్ సిరిపురం),కాశీన కోటేశ్వరరావు– (మాటూరు ఉపసర్పంచ్),
అయిలూరి జనార్దన్ రెడ్డి– (రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ వంగవీడు),
గోళ్ళ ఉద్దండు –(రైతు సమన్వయ సమితి మండల కమిటీ సభ్యులు),
అమరవాది సత్యనారాయణ రెడ్డి –)రైతు సమన్వయ సమితి కన్వీనర్, నిదానపురం)
తోక వెంకయ్య –(రైతు సమన్వయ సమితి మండల కమిటీ సభ్యులు),
తోక పుల్లయ్య –(మాజీ ఎంపీటీసీ నాగవరప్పాడు),
సయ్యద్ అక్బర్ –(ముస్లిం మైనారిటీ టౌన్ అధ్యక్షులు)
బాహటం –(శ్రీనివాసరాజు మధిర టౌన్ మాజీ యూత్ అధ్యక్షులు),
సోమ రవికాంత్ –(ఎస్సీ సెల్ కార్యదర్శి)
అంకె సంధ్యారాణి –(మాజీ సర్పంచ్ ఆత్కూరు)
అంకె అప్పారావు –(మాజీ నీటి సంఘం అధ్యక్షులు)
గూడిద రాధమ్మ –(5వ వార్డ్ మెంబర్ వంగవీడు)
వెంపటి ప్రభాకర్ –(6వ వార్డ్ మెంబర్ నిదానపురం)
మన్నేపల్లి గురునాథం – (బిఆరెఎస్ పార్టీ సెక్రెటరీ సిరిపురం)
వీరితో పాటుగాయర్రగుంట రమేష్ , తాంద్ర తిరుమలరావు,అక్కినపల్లి నాగేశ్వరరావు, మేదర యశోద, పూర్ణకంటి విజయరాణి, కపిలవాయి సత్యనారాయణ రాజు, చిలకా సత్యం,నంద్రు విజయరావు, తోక వెంకయ్య, అంకె యాలద్రి, చిలక రాజేంద్రప్రసాద్, గడ్డం కృష్ణ, వీరంశెట్టి సీతారామయ్య, శ్రీనివాసరెడ్డి, శివకృష్ణ, వారి వారి బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

# రెగ్యులరైజేషన్ చెయ్యకపోతే ఆమరణకు సిద్ధం

## – రెండవ రోజు కొనసాగిన సమ్మె



**కారేపల్లి, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** నాలుగు సంవత్సరాలుగా పంచాయతీలలో వెట్టి చాకిరీ చేయించుకొని చట్టబద్ధంగా చేయాల్సిన రెగ్యులరైజేషన్ త్వరితగతిన చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడేది లేదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శనివారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షుడు భూక్య తిలక్ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ గ్రామం సస్యశ్యామలంగా ఉంచేందుకు నిరంతరం పంచాయతీ కార్యదర్శులు కృషి చేస్తూనే ఉన్నారన్నారు. జాబ్ నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం గడువు పూర్తయినా ఇప్పటివరకు రెగ్యులరైజేషన్ చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు అభద్రతాభావానికి లోనయ్యారన్నారు. పని ఒత్తిడిని తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా సుమారు 42 మంది పంచాయతీ కార్యదర్శులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం త్వరితగతిన రెగ్యులరైజేషన్ చేపట్టకపోతే ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నాగేంద్రబాబు, నరేష్, సంతోష్, సురేష్, రవి, నిరంజన్, రఘు, హనుమంతరావు, రాకేష్, రోజా, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పాయం



**కరకగూడెం, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని కొత్తగూడెం పద్మాపురం గ్రామప ఎంచాయతీలలో మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. కొత్తగూడెం గ్రామపంచాయతీలో ని గోగ్గలి నరసింహారావు, నరసమ్మ దంపతుల కుమార్తె నందిని ప్రధాన వేడుకకు హాజరై నూతన వధువుకు పట్టు చీర బహుకరించి పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు. పద్మాపురం గ్రామపంచాయతీ లోని చర్ప సూర్యనారాయణ సుక్కమ్మ దంపతులకు కుమారుడు శ్యాంబాబు పెళ్లి కుమారుని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలగం కృష్ణ, పడిగ సమ్మయ్య, నరసింహారావు, బొత్తరావు, ఈసం కోటేశ్వరరావు, హరినాథ్, రాజేంద్రప్రసాద్, శేషగిరిరావు, నవీన్ రెడ్డి ఎర్ర పో, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు డా.కోట రాంబాబు సంఘీభావం



**మధిర, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా గత రెండు రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ డిమాండ్ల సాధనకై చేస్తున్న సమ్మెకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ న్యాయపరమైన పంచాయితీ కార్యదర్శుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలకు వెన్నెముఖగా పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు అని వారిని వెంటనే రెగ్యులర్ చెయ్యాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైన్యం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మి , యన్నం కోటేశ్వరరావు , వేమిరెడ్డి లక్ష్మారెడ్డి , చీదిరాల వెంకటేశ్వర్లు , యర్రగుంట రమేష్ , చావలి రామరాజు , శీలం వీర వెంకటరెడ్డి, అమరవాది సత్యనారాయణ రెడ్డి , ఉద్ధండు , ఐలూరి జనార్ధన్ రెడ్డి , తాంద్ర తిరుమలరావు , నంద్రు విజయారావు , వెంపాటి ప్రభాకర్ , అకినపల్లి నాగేశ్వరరావు , బాహాటం శ్రీనివాస్ రాజు , సయ్యద్ అక్బర్ , చిలకా సత్యం , తదితరులు పాల్గొన్నారు.



# వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## – మండల కేంద్రంలో ప్రారంభమైన నిరవధిక సమ్మె

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మహిళల అభ్యున్నతి కోసం, డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి, మహిళలకు మధ్యవారధిలా పనిచేస్తున్న వీఓఏ ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ కేవీ అనుబంధ వీవోఏ సంఘ మండల అధ్యక్షురాలు చప్పిడి సుగుణ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కేవీ అనుబంధ వీఓఏ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు వీఓఏ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవదిక సమ్మెను శనివారం జలగం నగర్ లోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆమె ప్రారంభించి మాట్లాడారు. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి వీఓఏకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని , ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, ప్రమోషన్లు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలుత నిరవధిక సమ్మె నోటీసును ఐకేసీ ఏపీఎం వెంకటేశ్వర్లుకు నీఓఏలు అందచేశారు. ఈ సమ్మెలోసంఘ గౌరవ అధ్యక్షరాలు రాధ, సలహాదారులు లక్ష్మి, హేమలత, వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షులు పప్పుల స్రవంతి, కార్యదర్శి గడ్డమీద వెంట్రావమ్మ, సహాయ కార్యదర్శి వెంకటలక్ష్మి, కోశాదికారి కొమరబత్తిన విజయకుమారి ఈసీ సభ్యులు ఉమ, యాకలక్ష్మి, ఎస్కె ఆఫ్జల్బీ,బి. జ్యోతి, బి.పద్మ, లక్ష్మి, శ్రీదేవి, రేణుక, ప్రమీల, సలోమి జ్యోతి, ఉమారిణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని 60 క్లబ్ లలో మణుగూరు లయన్స్ క్లబ్ మొదటి స్థానంలో నిలుస్తుంది

## – ఇంటర్నేషనల్ 320ఈ గవర్నర్ లయన్ తీగల మోహన్ రావు

**మణుగూరు, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ గవర్నర్ లయన్ తీగల మోహన్ రావు లయన్స్ క్లబ్ మణుగూరు అధికారిక పర్యటన సందర్భంగా లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ రాధాకృష్ణ అధ్యక్షతన 28 సేవా కార్యక్రమాల అమలు గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలలో భాగంగా తోగ్గుడేం గ్రామం నందు సర్పంచ్ అభ్యర్ధన మేరకు బస్ స్టాప్ నిర్మాణం కోరకు శంకుస్థాపన చేయటం జరిగింది. బాల వెలుగు పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థుల ఆకలి తీర్చే ప్రయత్నంలో భాగంగా 10000 విలువ గల నిత్యావసర వస్తువుల వితరణ చేయటం జరిగింది,రేగులగండి గ్రామం నందు బోరు వెల్.. మోటార్ వేయించి దాహార్తిని తీర్చే ప్రయత్నం ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ లు ఉచిత పంపిణి సాయిబాబా దేవాలయ గోశాలకు పశు గ్రాసం వితరణ హరిబాబు వారి వద్ద కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న వారికీ భూమి హక్కు పత్రాలను అందించుట గుండె ఆపరేషన్ చేయించుకునే వారికి ఇల్లు కాలి నష్ట పోయిన కుటుంబానికీ, ఇంటి పెద్ద చనిపోయిన ఆర్టిస్ట్ కుటుంబానికీ, యోగా గురువు యోగీ రాంబాబు కుటుంబానికీ బియ్యం నిత్యావసరాలు అందజేసారు.మున్సిపాలిటీ మహిళా కార్మికులకు చీరలు పంపిణి రోడ్డు పై చెప్పులు కుట్టే వ్యాపారం చేస్తున్న వారికి లయన్స్ గొడుగు సుర్క్ష బస్టాండ్ నందు మంచి నీరు సరఫరా నిమిత్తం వాటర్ ట్యాంక్ వితరణ శేషగిరి నగర్ గ్రామం నందు బాల



బాలికలకు ఆట సామాగ్రి అందజేత అమ్మ నాన్న వృద్ధాశ్రమం నందు ఆశ్రయం పొందుతూ ఉన్న అనాథ వృద్ధుల సౌకర్యం కోసం వాషింగ్ మెషిన్ కొనుగోలు నిమిత్తం 20000/– వితరణ అనాథ వృద్ధులకు. నూతన వస్త్రాలు అందజేత ఉడతనేని నగర్ గ్రామ నివాసి పిచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం రాజమ్మ కుటుంబానికీ బియ్యం నిత్యావసర సరుకుల పంపిణీ 28 సేవా కార్యక్రమాల అమలు అనంతరం లయన్స్ క్లబ్ మణుగూరు, ఆశ్వాపురం, పినపాక క్లబ్ లతో గవర్నర్ లయన్ తీగల మోహన్ రావు ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన సమావేశం నందు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మణుగూరు సభ్యులు ఒక్క రోజు లో, 28 సేవా కార్యక్రమాల అమలు నా చేతుల మీదుగా చేయించి నాకు గొప్ప స్వాగతం పలికారని అన్నారు లయన్స్ క్లబ్ 320 ఈ జిల్లా 60 క్లబ్ లలో మణుగూరు క్లబ్ మొదటి స్థానంలో నిలుస్తుందని ఇంకా రాబోయే రోజుల్లో పేద ప్రజలకు అవసరం అయ్యే, కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేయాలని అన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే క్రమబద్ధీకరించాలి

## – టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే క్రమబద్ధీకరించాలని , గ్రామాల అభివృద్ధికి మూల స్తంభాలైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉసురు కెసిఆర్ ప్రభుత్వానికి తప్పక తగులుతుందని మానవతారాయ్ శపించారు. వేంసూరు ఎంపిడివో కార్యాలయం ముందు రెండవ రోజు రిలే నిరాహారదీక్ష చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకి మానవతారాయ్ శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ 4 ఏళ్ళ ప్రొబేషనరీ గడువు ముగిసినా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించకపోవటం కెసిఆర్ నియంతృత్వ పాలనకి నిదర్శనమన్నారు. అతి తక్కువ వేతనం తో ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గా పని చేస్తున్న వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించి ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల పని కాలాన్ని ప్రొభేషనరీ పిరియడ్ గా భావించి వారిని క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు



పరిష్కరించక పోతే కెసిఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మందలపు శ్రీనివాసరెడ్డి,సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఐ.కృష్ణ, కంభంపాటి కాంతారావు, దండు యోహాన్, పసల ఏడుకొండలు, మోరుబోయిన ప్రసాద్ యాదవ్,వెల్లంపల్లి ఏడుకొండలు,షేక్ అర్ఫత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత పల్లెలో రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదు

## – సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** అధికార పార్టీ పేరు చెప్పుకుంటూ ప్రశాంత పల్లెలో రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పేర్కొన్నారు .శనివారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామపంచాయతీలో గ్రామసభను నిర్వహించారు. తొలుత నెలకొని ఉన్న అపరిష్కృత సమస్యలపై ప్రజలు గల మెత్తారు. ప్రతి గ్రామ సభలో సమస్యలు విన్నవించినప్పటికీ పరిష్కారం జరగడంలేదని అధికారుల నిలదీశారు. ఈ సందర్భంగా దండి మాట్లాడుతూ... రాజకీయాలు అనేవి సంస్థ గతంగా అభివృద్ధిపై చేయాలి తప్ప వ్యక్తిగత స్వార్థం కోసం చేయవద్దంటూ హితవు పలికారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం మంచి పద్ధతి కాదని అధికార పార్టీ నేతలకు సూచించారు. రాజకీయాలు ఎప్పుడు ఒకేలా ఉండవని ఎత్తు,పల్లాలు ఉంటాయన్న సంగతిని గుర్తిరిగితే మంచిదన్నారు. సిపిఐ పార్టీగా తామెప్పుడు ప్రజల కోసం పనిచేస్తామని అందులో ఎటువంటి సందేహం లేదన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్రామ స్పెషల్ ఆఫీసర్ అశోక్, సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి, గ్రామ కార్యదర్శి కృష్ణ ,సిపిఐ నాయకులు చెరుకుపల్లి భాస్కరరావు, దండి రంగారావు, పొన్నెకంటి రామకృష్ణ, యువజన సంఘం నాయకులు మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, గణపరపు ఉపేందర్, మేళ్లచెరువు సాయి ,రవి ,ఏపూరి గోపి, సిపిఎం నాయకులు ఉరడి సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంపటి రవి తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

## – మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురజాల గోపి

**మణుగూరు, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మణుగూరు ,రాజీవ్ గాంధీ నగర్, టేకు చెట్ల బజార్ కు చెందిన మర్రి సురేష్ అనే డ్రైవర్ (40) అనారోగ్యంతో భద్రాచలం కిమ్స్ హాస్పిటల్ లో శనివారం ఉదయం మరణించాడు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురిజాల గోపి దహన సంస్కారాల నిమిత్తం 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం ఉపాధ్యక్షుడు పులిపాటి పాపారావు సెక్రటరీ మేకల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# మూగజీవాల దాహం తీర్చుతూ... మానవత్వం చాటుతూ..

**ములకలపల్లి, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఎండలు తీవ్రంగా ఉండటంతో అడవిలో నివసించే మూగజీవాల దాహర్తి తీర్చేందుకు ములకలపల్లి కి చెందిన ముబీన్ బైక్ మెకానికల్ వరక్స్ ఆద్వర్యంలో నీటి తొట్లను ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలకు కోతులు, పక్షులు, పశువులు ఇలా దాహానికి ఇబ్బంది పడకుండా ఉండెందుకు ములకలపల్లికి చెందిన మెకానిక్ సుభాని వాటికి నీళ్లు అందించాలనే ఉద్దేశ్యంతో పాల్వంచ వెల్లే రహదారి లో నీటి తొట్లను ఏర్పాటు చేశాడు. అటవి ప్రాంతంలో ప్రయాణించే వారు ,లారీ సోదరులు మూగజీవాలకు ఎంతో కొంత ఆహారం మంచినీరు అందించాలని ఈ సందర్భంగా కోరాడు.కొదుమూరి సాయిరాం, ,రఫీ,ప్రవీణ్,దినేష్,సాయి,ఆటో వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ఐకెపి వివోఏల నిరవధిక సమ్మెకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**దమ్మపేట, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన వి ఏవోల నిరసన దీక్షకు టిపిసిసి కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి ఏ ఓ ల న్యాయమైన కోరికలను తీర్చాలని గత కొన్ని రోజులుగా నిరసన దీక్షను చేస్తున్న వారిని కనీసం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారికి తక్షణమే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని జాబు కార్డు లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వం పని చేస్తున్న వారిని గుర్తించే పరిస్థితుల్లో లేదని ఇన్ని రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న కనీసం ఒక అధికారి కూడా వచ్చి హామీ ఇవ్వకపోవడం చాలా దారుణం అని ఆయన అన్నారు అలాగే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క ఉద్యోగి కి న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు పానుగంటి సత్యం ముర హరి రాంబాబు గట్ల సర్వేశ్వరరావు టైలర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ కార్యకర్త సల్మాన్ రాజ్ మృతి

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ గ్రామానికి చెందిన సిపిఐ కార్యకర్త సల్మాన్ రాజ్ (34 )అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు . విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి మాట్లాడుతూ ...చిన్న వయసులో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అన్నారు . మృతుడి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, యువజన సంఘం నాయకుడు రెబ్బగొండ్ల గోపి, సిపిఐ నాయకులు పాల్వాయి యోబు కుమార్, పానమాకుల కృపాకర్, దైద జేమ్స్ దితరులు పాల్గొన్నారు.



# ఓసి ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగాలి

**– నీళ్ల నియామకాలు కొనసాగించాలి**

**– ప్రజా విన్నపాలకు స్పందించిన సింగరేణి యాజమాన్యం**



**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** జవహర్ గని ఓపెన్ కాస్ట్ ఏర్పాటుకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సింగరేణి మండలం శాంతినగర్ ఆశ్రమ పాఠశాల మైదానంలో శనివారం సింగరేణి కాలరీ సంస్థ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ఎన్ మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించారు. జవహర్ గని ఏర్పాటుకు సంబంధించిప్రజాభిప్రాయ సేకరణ ప్రధాన ఏజెండగా నిర్వహించిన ఈ సమావేశంలో సింగరేణి మైన్స్ జనరల్ మేనేజర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ ప్రభావిత గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. పర్యావరణం కోసం సింగరేణి సంస్థ తీసుకున్న చర్యలను చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం మండలం పేరు పెట్టుకున్న సింగరేణి సంస్థ అభివృద్ధి పనుల్లో మాత్రం ఎప్పుడు వెనుకబడి ఉంటుందన్నారు. ఓసి ప్రభావిత గ్రామపంచాయతీలకు నిధుల కేటాయింపులు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు రాలేదని కనీసం పంచాయతీలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. డిఎంఎఫ్ నిధులు పూర్తిస్థాయిలో కేటాయించి విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఓసి ద్వారా వచ్చే నీరును ప్రభావిత ప్రాంతాల్లో చెక్ డ్యామ్ ఏర్పాటుచేసి రైతులకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహణ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభావిత గ్రామాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా కేవలం ఇల్లందుకు సంబంధించిన యూనియన్ల నాయకుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం సబబుగా లేదన్నారు. పలు గ్రామపంచాయతీలు ఓసి ప్రభావంతో నీళ్ల, రహదారులు, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులో



లేక అనేక ఇబ్బందులు పడుతుంటే సింగరేణి సంస్థ మొక్కుబడి నిర్వహించడం కరెక్ట్ కాదన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులకు తమ అభిప్రాయాలను తెలపడంలో అవకాశం కల్పించడంలో నిర్లక్ష్యం వహించడంపై ఆయన మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందని, సింగరేణి పేరు పెట్టుకున్న సింగరేణి మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని మండలానికి అధిక నిధులు కేటాయించా లని, అదేవిధంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న పాఠశాలలో బస్సుల ద్వారా ప్రభావిత ప్రాంతంలోని పిల్లలకు ఉచిత విద్య అవకాశం కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని, ప్రభావిత ప్రాంత ప్రజలకు హెల్త్ కార్డులు మంజూరు చేసి వారికి సింగరేణి సంస్థ ద్వారా ఉచిత వైద్యం అందించాలని, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి మండలానికి అధిక నిధులు కేటాయించి మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ అనేకమంది రైతులు భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందివ్వడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. కావలసినంత దోచుకుని చివరకు మట్టి దిబ్బలు, రిక్త హస్తాలు సింగరేణి యాజమాన్యం ఈ ప్రాంత ప్రజలకు బహుమతిగా ఇచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాల్లో ఖర్చు చేసిన నిధులపై ఆరా తీస్తే ఎన్నో విషయాలు బయటకు వచ్చాయన్నారు. ఈ విషయంపై కోర్టులో కేసు వేస్తామని ప్రజలకు న్యాయం జరిగేంత వరకు పోరాడతామన్నారు. పలువురి అభిప్రాయాలు సేకరించిన సభకు సంబంధించి సింగరేణి జిఎం సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా సాధ్యమైనంతవరకు సింగరేణి సంస్థ పనిచేస్తుందన్నారు. సిఎస్ఆర్ నిధుల తో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం చైర్మన్ రవీందర్, సింగరేణి సంస్థ డీజీఎం పర్సనల్ మోహన్ రావు, కె రవికుమార్, ఎస్ ఓ టు జి ఎం ఎం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలి

**– జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డా.వినీత్.జి**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మనం ప్రతినిధి) :** జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ డాక్టర్ వినీత్ జి శనివారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీసు అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గంజాయి రవాణా, మట్కా, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తుగా వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్ ఆవశ్యకత గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేసారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు. మార్చి నెలలో వర్టికల్స్ వారీగా విధులలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ , డిఎస్పీలు రమణ మూర్తి, వెంకటేష్, రాఘవేంద్రరావు, రెహమాన్, మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా మేడే ఉత్సవాలు జరుపుదాం

**– కార్మిక వ్యతిరేఖ విధానాలపై నిరసనగా మేడేను జరుపుదాం**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మనం ప్రతినిధి) :** ప్రపంచ కార్మిక డౌనోత్సవం మేడేను మే 1న బస్తీలు, గ్రామాలు, కార్మిక క్షేత్రాల్లో ఘనంగా జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పార్టీ, యూనియన్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు జరిగిన కొత్తగూడెం పట్టణం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల విస్తృత జనరల్ బాడీ సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతోందని, ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చివేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు, పరిశ్రమల యాజ్నమ్యాలకు కార్మికుల శ్రమను చాచిపెడవుతోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను, స్టాంస్థలను అదానీ, అంబానీలాంటి కార్పొరేట్లకు కట్టబెట్టి కార్మికులను, ఉద్యోగులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. ఈ పరిస్థితిలో మేడే ఘనంగా జరిపి కార్మికులు, ఉద్యోగులు, ప్రజల వ్యతిరేకతను కేంద్రానికి చాటాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై శ్రీనివాసరెడ్డి, దమ్మాలపాటి శేషయ్య, భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, దీటి లక్ష్మీపతి, భూక్యా శ్రీనివాస్, అక్తర్, జక్కుల రాములు, రాంబాబు, అబ్బులు, ఆరెళ్ళు కృష్ణ, పాషా, యాకూబ్ పశ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పశు వైద్యుల దినోత్సవం

**దమ్మపేట, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట మండల పశు వైద్యశాలలో ఘనంగా అంతర్జాతీయ పశు వైద్యుల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు మాట్లాడుతూ మూగ జీవాలకు సేవ చేయటం చాలా గొప్ప విషయం అని ఆయన అన్నారు అలాగే మూగ జవాల కు సేవ చేస్తున్న వారిని సత్కరించుకోవడం మన బాధ్యత అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబుని శాలువతో సత్కరించడం జరిగింది అలాగే మండలంలో పశు వైద్యులు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు ఈ కార్యక్రమం అంతర్జాతీయ పశు వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి



సత్యనారాయణ కార్యదర్శి పసుపులేటి కృష్ణ వెంకటేశ్వరరావు గొల్లపల్లి రామ కోటేశ్వరరావు ప్రెస్ క్లబ్ చైర్మన్ సి కె నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన మండల పశు వైద్యాధికారి మన్యం రమేష్



**దమ్మపేట, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన టీజీఓ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు తెలంగాణ ఉద్యమ బిడ్డ,ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీనివాస్ గౌడ్‌ని టీజీఓ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టీజీఓ ఉపాధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష్ బాబు సిడిపిఓ కనకదుర్గ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# మహిళలకు రక్షణ కవచం గృహహింస నిరోధక చట్టం

## – జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మనం ప్రతినిధి) :** మహిళలకు రక్షణ కవచం గృహహింస నిరోధక చట్టం కవచంలా ఉంటుందని, చట్టాలు ఎన్ని ఉన్నప్పటికిని నిత్యం ఎక్కడో ఒకచోట మహిళలకు వేధింపులు ఎదురవుతున్నాయని న్యాయమూర్తి అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న న్యాక్ సెంటర్ లో న్యాయ అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి జి.భానుమతి మాట్లాడుతూ భర్త వేధించాడనో, అత్తింటి వేధింపులు వలన మనస్థాపంతో మహిళలు మానసిక వేదనకు గురవుతున్నారని అలాంటివారికి గృహ హింస నిరోధక చట్టా అండగా నిలుస్తుందని తెలిపారు. చాలామందికి తమకు చట్టం సహాయం చేస్తుందనే విషయం కూడా తెలియదని అన్నారు. కొందరు కుటుంబ గౌరవం కోసం, మరి కొందరు బయటకు వస్తే తమ పిల్లల పరిస్థితి ఏంటి అనే రకరకాల కారణాలతో వేదనకు గురి అవుతున్నారు అని తెలిపారు. సెక్షన్ 498(అ) 406, 323, 354ల ప్రకారం గృహంస కేసులలో నిందితులకు శిక్ష పడుతుందని అన్నారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నట్లయితే ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో దరఖాస్తు ని ఇవ్వడం ద్వారా సమస్యని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, ట్రెజరర్ సంతోష్ సాహు, మెండు రాజమల్లు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ,నాగ స్రవంతి, న్యాక్ సెంటర్ నిర్వాహకురాలు బేబీ , న్యాయవాదులు లక్ష్మీ సరిత రమేష్ మహిళలు పాల్గొన్నారు.

# చికాగో అమరుల స్ఫూర్తితో కార్మిక చట్టాలను పరీక్షించుకుందాం

## – వాడవాడలా ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించాలి
## – ఏఐటియుసి నేత కే సారయ్య



**ఇల్లందు, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఇల్లందు సిపిఐ విఠల్రావు భవన్ లో శనివారం మే డే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే సారయ్య పాల్గొని మాట్లాడుతూ 8 గంటల పని విధానం కోసం, కార్మిక హక్కుల కోసం ఆనాడు ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాలను ఘనంగా కార్మిక అడ్డలలో, వాడవాడ నిర్వహించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోరాడి ప్రాణాల అర్పించి సాధించుకునా 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా చేసి కార్మికులను బానిసలు చేసే కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టేందుకు మే డే స్ఫూర్తితో పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను అప్పనంగా తన అఋవాయులకు దోచిపెడుతున్న మోడీకి కార్మికవర్గ పోరాటాలతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి కాలం దగ్గర పడిందని కార్మికులను ప్రజలను మరింత చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. మే ఒకటో తారీకున ఇల్లందు అన్ని మైన్స్ డిపార్ట్మెంట్ లలో 50 కేంద్రాలలో మేడే ఉత్సవాలు హినిర్వహించబోతున్నట్లు, కార్మికుల సత్తా ఏంటో పాలకులకు కనువిప్పు కలిగే విధంగా పెద్ద ఎత్తున మేడే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఫిట్ కార్యదర్శులు కొడెం సుందర్, పాపారావు, మంచాల వేంకటేశ్వర్లు, సంజీవ చారి, ఆఫీస్ ఇంచార్జి వడ్లకొండ పొచయ్యా, బజారు ఆంజనేయులు, శంషుద్దిన్, రమేష్, వళి, వల్లాల రాజమౌళి, పాల్గొన్నారు.




# సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా అనుబంధ సంఘాల నూతన కార్యవర్గం ఏర్పాటు

**ములకలపల్లి, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** సిపిఐఎంఎల్ ప్రజాపంథా అనుబంధ సంఘాలైన అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘల జిల్లా కార్యదర్శిలు కల్లూరి కిషోర్,అమర్లపూడి రాము 13 మందితో ఈ కమిటీని ప్రవేశ పెట్టడం జరిగింది.అఖిల భారత ప్రగతి శీల రైతుసంఘం మండల అధ్యక్షులుగా వెలకం చలమయ్య, ప్రధాన కార్యదర్శిగా యర్ర గొర్ల రామారావు,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా కొర్స గణపతి,ప్రధాన కార్యదర్శిగా శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఎన్నికైన ఇరు సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పార్టీ మా మీద నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు నుపా భాస్కర్, డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్,ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి కొర్స రామకృష్ణ మండల కమిటీ సభ్యులు తిమ్మంపేట ఎంపీటీసీ నుపా సరోజిని,పాత గంగారం ఎంపీటీసీ మడక విజయ,నకిరికంటి నాగేశ్వరావు,బండారు నాగేంద్రబాబు,పుప్పాల నాగేశ్వరరావు,ఓరుగంటి శ్రీను,పద్దం లక్ష్మణరావు,మడకం యర్రయ్య,ఇరపా వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలి

## – తహసీల్దార్ రాజేష్

**మధిర, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ రాజేష్ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గం లోని, మున్సిపాలిటీలోని ఉన్నవారు ఇప్పటివరకు ఓటు హక్కును కలిగి లేని వారు కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా వారికి ఓటు హక్కు గురించి వివరించాలని తాసిల్దార్ సూచించారు. కొత్త ఓటు హక్కు కొరకు ,ఓటు హక్కు నందు సవరణ కొరకు సరైన ఆధారాలు అనగా ఆధార్ కార్డ్, ఎస్ ఎస్ సి మెమో లేదా స్టడీ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు.

# ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన గొట్టిపర్తి శ్రీనివాస్



**దమ్మపేట, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట ఎంపీడీవో గా గొట్టిపర్తి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరించారు తదనంతరం ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు ఈకార్యక్రమంలో అబ్దులు జిన్నా తదితరులు పాల్గొన్నారు.

# ట్రాంజెండర్స్ సెక్స్ వర్కర్స్‌కు ఉచిత బియ్యం పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యంను శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష



**మధిర, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ సమితిలో ఆరవ తరగతి అడ్మిషన్స్ కోసం శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.మధిర పట్టణంలోనే టీవీఎం పాఠశాల నందు 283 మంది విద్యార్థులకు గాను 251 విద్యార్థుల హాజరయ్యారని,32 మంది ఆబ్సెంట్ అయ్యారని ఈ పరీక్షలకు చీఫ్ సూపరిడెంట్ గా వ్యవహరించిన టీవీఎం పాఠశాల హెచ్ఎం ఎమ్ నారాయణ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఫ్లయింగ్ స్క్వాడ్ గా కస్తాల సత్యనారాయణ, జిల్లా అబ్జర్వర్స్ హాజరయ్యారు.

# జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా 466వ ర్యాంక్ సాధించిన భాను ప్రసాద్

## – అభినందనలు తెలియజేసిన సిపిఐ నాయకులు



**మధిర, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ఫలితాల్లో ఏఐటీయూసీ మధిర డివిజన్ సెక్రటరీ చెరుకూరి వెంకటేశ్వరరావు చిన్న కుమారుడు భానుప్రసాద్ 466 వ ర్యాంక్ సాధించాడు. జేఈఈ మెయిల్స్ నందు భానుప్రసాద్ అల్ ఇండియా 466 వ ర్యాంక్ సాధించడం పట్ల సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు, మందడపు రాణి, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# జమా మసీద్ నూతన కమిటీ



**కారేపల్లి, ఏప్రిల్ 29 (మనం న్యూస్)** :మండల కేంద్రమైన కారేపల్లి లో గల జమా మసీద్ నూతన కమిటీ అధ్యక్షుడిగా మునూరుద్దీన్ ఉపాధ్య క్షుడిగా షేక్ షఫీ లను నియమిస్తూ తెలంగాణ వరక్స్ బోర్డ్ నుండి ఉత్తర్వులు వచ్చినట్లు మునురుద్దీన్ తెలిపారు. కారేపల్లి జమా మసీద్ లో శనివారం మాట్లాడుతూ నూతన కమిటీకి సంబంధించి ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా, కార్యదర్శిగా యాకూబ్ అలీ, ట్రెజరర్ గా సర్దార్ సభ్యులుగా శంషుద్దీన్, ఉద్దండుకాన్ నియమిస్తూ ఆదేశాలు వచ్చినట్టు తెలిపారు. నూతన చైర్మన్గా ఎన్నికైన మునూరుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి లభించేలా కృషి చేస్తానన్నారు. ముస్లింల సంక్షేమం కోసం ఎల్లవేళలా పాటు పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అనీఫ్, మతిన్, ఫరూక్, షేరు, తాహిర్ బాబు, తాజుద్దీన్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రతిష్ట కార్యక్రమం



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి తెలుగు బాప్టిస్ట ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు , మండల ఎంపీపీ దేవరకొండ శిరీష ,భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు , పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు , టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల కృష్ణారెడ్డి , నాగేశ్వరావు ,ఎస్సీ సెల్ ఇనపనూరి భాస్కర రావు , భీమవరం గ్రామ శాఖ అధ్యక్షులు చినబాబు, చోప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ కుమారుడు వడ్లకుంట గోపాల్ రావు, పల్లె కంటి సుబ్బారావు ,అద్దంకి కిషోర్ కే అతిథులుగా పాల్గొన్నారు. నూతన చర్చి ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రైస్తవ సోదరీ సోదరులకు ఉద్దేశించి చోప్పకట్లపాలెం గ్రామ క్రైస్తవ సోదరులు నూతన చర్చిని నిర్మింప చేసుకోవటం చాలా సంతోషకరమైన విషయమని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాననీ నాయకులు అన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జడ్జి



**పాల్వంచ రూరల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కేశవపురం జగన్నాధపురం మధ్యలో వెలసియున్న పెద్దమ్మ తల్లి అమ్మవారిని శనివారం నూతన జడ్జి వసంత పాటిల్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి శేష వస్త్ర ప్రసాదం అందించారు.

## పదవి విరమణ చేసిన సామా శ్రీనివాసరెడ్డి దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** శనివారం సింగరేణిలో పదవి విరమణ చేసిన టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు సామా శ్రీనివాస రెడ్డిని మణుగూరులో జేవిఆర్ఓసి పిట్ సెక్రటరీ జె.ఎస్.ఆర్ మూర్తిని సత్తుపల్లిలో సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఉమామహేశ్వర రావు , సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూచంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వాసు, పి ఓ వెంకటాచారి, కాపుకృష్ణ పాల్గొని జె ఎస్ ఆర్ మూర్తి ని సన్మానించడం జరిగింది. సామా శ్రీనివాస్ రెడ్డి ని మణుగూరులో టీబీజీకెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ ,సెంట్రల్ కమిటీ సభ్యులు మురాద్, జీఎం కమిటీ మెంబర్ జోసెఫ్, శ్రీనివాస్, రాజీరు, పాల్గొని సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, పిఇ సీనియర్ పిఒ దాస్, ఘనపనేని శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్ రమేష్ ,కిష్టారం ఓసి పిట్ సెక్రటరీ మురళి, జీఎం కమిటీ మెంబర్ చెన్నకేశవ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చారి, బ్రాంచ్ సెక్రటరీ సందరి శ్రీనివాస్ , మాధవరెడ్డి,యూసుబ్, శీను ,సురేష్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు అఖిల్,నాగ ప్రకాష్,చంద్ర మౌళి, టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొని సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**తల్లాడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర మురళి (30) రోడ్డు ప్రమాదంలో మరణించిన సంఘటన జరిగింది వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా సూరవరం గ్రామంలో తన మేనకోడలు ఫంక్షన్కు వెళ్లి వస్తూ ఉండగా తల్లాడ మండలం మిట్టపల్లి వద్ద కారు ఢీకొట్లతో ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మరణించాడు మృతుడికిభార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు

## అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో మేడే వారోత్సవాలను జరపండి

### – అరుణ పతాకాలను ఆవిష్కరించండి : సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 137వ ''మేడే'' వారోత్సవాలను ఖమ్మం జిల్లాలో పార్టీ శాఖ ఉన్న అన్ని గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డులలో జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శ్రామిక వర్గానికి కొండంత అండగా ఉండే ఎర్ర జెండాలను వీధి వీధిన ఆవిష్కరించాలని ఆయన కోరారు. నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి, లేబర్ కోడ్ల పేరుతో కార్పొరేట్లకు అధికారాలను కట్టబెడుతున్నారని, పేదలపైన భారాలు మోపి, కార్పొరేట్ దోపిడీదారులకు రాయితీలు యిస్తున్న విధానాలను ఎండగట్టాలన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులంబూమతం పేరుతో కార్మిక వర్గాన్ని, ప్రజలను విడదీసే కుట్రలను కార్మికులు తిప్పికొట్టాలన్నారు. కార్మికులు, రైతు కూలీల ఐక్యతతోనే బిజెపి దోపిడీ పాలనను అంతం చేయాలన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికుల రక్తంతోనే ఎర్రజెండా ఆవిర్భవించిందన్నారు. మేడే పేరుతో శ్రమ జీవుల జెండా అయిన ఎర్ర జెండాను కాకుండా, రకరకాల జెండాలు ఆవిష్కరించి కార్మికవర్గాన్ని అవమానించటాన్ని కార్మికులు నిరసించాలన్నారు. శనివారం జిల్లా సెంటర్లో వున్న పార్టీ జిల్లా బాధ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి, పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి.ఝాన్సీ, నవీన్రెడ్డి, ఆర్.ప్రకాష్ నాయకులు కొండలు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ తల్లి బోనమెత్తిన ఎంపీపీ బెల్లం ఉమా

### – సైదులు స్వామి నృత్య బృందంతో మైసమ్మ తల్లికు ప్రత్యేక పూజలు



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలంలో తల్లంపాడు గ్రామంలో బంగారు మైసమ్మ తల్లి దేవాలయం నందు ఐదవ వార్షికోత్సవం సందర్భంగా బోనాలు పండుగ శనివారం ఘనంగా నిర్వహించారు. బోనాల జాతరంటే మిన్నంటే డప్పుల దరువులు, తప్పెట మోతలు, విన్యాసాలు, ఫలహారాలు.. బంధువుల సందడి. బోనాల అలంకరణ, ఆడపడుచుల ఆనందం, యువకుల కోలాహలం.. ఒకటా.. రెండా.. బోనాల పండుగకు ఉన్నన్ని ప్రత్యేకతలు మరే పండుగకూ ఉండవేమో అనిపించేంతగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక ఈ జనజాతరలో మైకుల్లో మోగే జాన పదాలు.. ఆత్మీయుల పలకరింపులు.. అందరినీ సంబురపరిచాయి. ఈ సంబురాల జాతర జరుపుకునే సంప్రదాయాలపై భక్తులకు అపారమైన విశ్వాసం. అమ్మవారిని ప్రసన్నం చేసుకునేందుకు . ఒక్కో సన్నివేశంలో ఓ విశిష్ఠత.. ఓ విశ్వాసం. బోనాల సంబరాలు సంప్రదాయ వస్త్రధారణలో ఆడపడుచులు వందల ఏళ్లనాటి సంస్కృతి కనిపించింది. కార్యక్రమంలో ఖమ్మం రురల్ ఎంపీపీ బెల్లం ఉమ ఖమ్మం రూరల్ వైస్ ఎంపీపీ గుడిబోయిన దరగయ్య శంకర్ రాజు శ్రీధర్ అచిత్రావు నరేందర్ రవి రామారావు లింగయ్య గుడి కమ్మిటి సభ్యులు కొమ్ము లక్ష్మయ్య రాములు ధ్రువ రామకృష్ణ సైదులు స్వామి నృత్య బృందం కుల పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు..

## నిరుద్యోగులను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### – ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్ గౌడ్



**ఇల్లందు, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఇల్లందు సిపిఐ కార్యాలయం విఠల్రావు భవన్ నుండి శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్ గౌడ్ విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం ఒకేరోజు నాలుగు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పెడుతూ నిరుద్యోగులను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఈ నెల 30 నా 1, పోలీస్ కానిస్టేబుల్ 2కమ్యూనికేషన్ కానిస్టేబుల్ 3 అసిస్టెంట్ ఇంజనీర్ 4 జూనియర్ లైన్మెన్ పోటీ పరీక్షలు నిర్వహించి నిరుద్యోగులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని కనీస అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముమ్మాటికి నిరుద్యోగులను మోసం చేయడం అనే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్ గౌడ్ ముక్తకంఠంతో వ్యతిరేకించారు. గతంలో కూడా సెంట్రల్ కపిటేటివ్ ఎగ్జామ్స్ జరుగుతున్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్మీ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్స్ ని జరిపి నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఇంకా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన వక్రబుద్ధితోనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గ్రూప్ 3 గ్రూప్ 4 గ్రేడ్ లో ఒక్క ఉద్యోగానికి 4,000 మంది కొట్లాడుతున్నామని కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నింపుకోవడం కోసం మాత్రమే ఈ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహిస్తుందని భావిస్తున్నామని ఇప్పటికైనా తన ప్రవర్తన మార్చుకుని రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నాం లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నామన్నారు.

## ఐఎఫ్టియు నాయకుల ఆధ్వర్యంలో 137వ మేడే పోస్టర్ ఆవిష్కరణ



**ఇల్లందు, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** ఇల్లందు బస్టాండ్ సెంటర్లో శనివారం భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు నాయకులు ఆధ్వర్యంలో 137 వ నేడేను జయప్రదం చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు . ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు,కొక్కు సారంగపాణి మాట్లాడుతూ కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్, స్కీంవర్కర్లందరినీ పర్మనెంట్ చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ 137 వ మేడేను ఘనంగా నిర్వహించాలని ఐఎఫ్టియు అఖిలభారత మహాసభ పిలుపునిచ్చిందని అన్నారు. వాడవాడన కార్మిక సెంటర్లలో మేడే జెండాలు ఆవిష్కరణ చేయాలని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఇల్లెందు బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పల్లి సుధాకర్ నాయకులు కె.రమేష్,వాసు, విక్రమ్, శ్రీను, నవీన్, సాదిక్, భూషణం ప్రవీణ్,వేణు,రాకేష్ సీతారాములు, రహమాన్,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

## – వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి
## – మరిపెడ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్




**మరిపెడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అభివృద్ధి, వసతుల కల్పనపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. సమావేశంలో గత మూడు నెలలో జరిగిన పనుల గురించిన వివరాలను ఆయా శాఖ అధికారులు వినిపించారు. మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవినాయక్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు మొత్తం 57 కంటి వెలుగు శిబిరాలు, మునిసిపాలిటీ పరిధిలో 15, మండంలో 32 శిబిరాలు ఏర్పాటు చేసి మొత్తం 23, 940 మందికి కళ్ల జోళ్లు అందించగా, 3,450మందికి రీడింగ్ గ్లాసులు అందించినట్లు తెలిపారు. మరో 8 జీపీల్లో కంటివెలుగు కార్యక్రమం పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. అనంతరం విద్యుత్ ఏఈ పావని మాట్లాడుతూ అకాల వర్షాలకు ట్రాన్స్ ఫార్మర్లు 3, కంరెంటు స్తంభాలు 170 ధ్వంసమైనట్లు తెలిపారు. అందులో 70 స్తంభాలు పునరుద్ధరించగా మిగతా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు తమ తమ కుల ధ్రువీకణ పత్రాలు విద్యుత్ కార్యాలయంలో అందించి సబ్సిడి పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు విద్యుత్ అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెనువెంటనే పనులు చేయాలని సూచించారు. అకాల వర్షాలకు వరి పంట నష్టం వివరాలను, మామిడి తోటల వివరాలను, మొక్కజోన్న వివరాలను అంచనా వేసి త్వరిత గతిన నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులను నీటి సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రామీణ స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. మంజూరైన రోడ్లను, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. అనాథ పిల్లలకు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి లబ్ధిని ఐసీడీఎస్ ద్వారా వారిక అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, సీడీపీవో శిరిషా, విద్యుత్ ఏఈ పావని, ఏవో వీరాసింగ్, ఆర్ అండ్ బీ ఏఈ శివ కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ నుంచి మంజూరైన 6 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం చెల్లించాలి

## – అఖిల భారత రైతు కూలి సంఘం




**కొత్తగూడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల, రాళ్ల వానలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా వరి మొక్కజొన్న పంటలు నేలరాలిపోవడంతో పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదోనని పంటల వద్ద రైతులు లబోదిబోమంటూ రోధిస్తున్నారు. మండలంలోని కొత్తగూడ, కొత్తపల్లి గ్రామాలతోపాటు పలు గ్రామాలలో ఏఐకేఎంఎస్ అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో వర్షాల కారణంగా నేలరాలిన పంటలను పరిశీలన చేయడం జరిగింది. ఒక్కో రైతుకు రెండు ఎకరాల నుండి పది ఎకరాల వరకు తీవ్ర నష్టం జరిగింది. దీనిని ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ అధికారులు తక్షణమే ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ గంగారం మండలాలలో సర్వే జరిపి నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. ఒక ఎకరాకు 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పట్టాలు ఉన్నా లేకపోయినా అధికారులు చేసిన సర్వే ప్రకారం నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, మండల సహాయ కార్యదర్శి జిట్టబోయిన రామచంద్రు, ఐ ఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు,మండల నాయకులు సిద్ధ బోయిన జీవన్, పి వై ఎల్ నాయకులు వల్లెపు సాంబరాజు, ముస్మి ఉప సర్పంచ్ మోహన్ రావు,జి వెంకన్న, గొగ్గల రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఘనంగా ఫేర్వెల్ డే సంబరాలు



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శనివారం నాడు ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు ఆడి పాడగా యాజమాన్య బృందం వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కళాశాల ప్రిన్సిపల్ రాజు అన్నారు. ఈ కళాశాల విద్యార్థులకు విద్యను అందించడమే కాకుండా వారిని జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ఈ కళాశాల ప్రత్యేకత అన్నారు. ఇటీవలే ఈ కళాశాల నేషనల్ ఏసెస్మెంట్ అండ్ అక్రీడిషన్ కౌన్సిల్(నాక్) బీ ప్లస్ ప్లస్ గ్రేడ్ గా గుర్తింపు పొందిందన్నారు. ఈ కళాశాల విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ లెవెల్ వాలీబాల్ కాంపిటీషన్లో యూనివర్సిటీ లెవెల్ లో మొదటి బహుమతి అలాగే సాఫ్ట్ బాల్ కాంపిటీషన్స్ లో యూనివర్సిటీ లెవెల్ మొదటి బహుమతి పొంది కర్ణాటక పంజాబ్ ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన నేషనల్ లెవెల్ కాంపిటీషన్లో పాల్గొనడం జరిగిందని వెల్లడించారు. ఈ కళాశాల లో క్రీడా,సాహిత్యా, సాంస్కృతిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో, ప్రశంస పత్రాలు, నేషనల్ లెవెల్ లో కాంపిటీషన్ లో పాల్గొన్న విద్యార్థులకు టీ షర్టులను ప్రిన్సిపల్ రాజు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజు వైస్ ప్రిన్సిపాల్ మమత, ఫిజికల్ డైరెక్టర్ శశికాంత్, అధ్యాపకులు యుగేందర్,ఖాసీం,రాజేందర్ వెంకటేశ్వర్లు మల్లేశం పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

# యువ మోర్చా అధికార ప్రతినిధిగా నేలం నాగేంద్రబాబు నియామకం



**గార్ల, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా గార్ల మండలం జీవంచిపల్లి గ్రామానికి చెందిన నేలం నాగేంద్రబాబు నియామకమయ్యారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్ నాగేంద్ర బాబును నియమిస్తూ నియామక పత్రాన్ని నాగేంద్ర బాబుకు అందజేశారు. అనంతరం నియామక పత్రం అందుకున్న నేలం నాగేంద్రబాబు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతం ఆదర్శాలకు పురాంకితమై నీతి నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణ చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని పార్టీని సంస్థగతంగా పటిష్ట పరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. తన పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు వీరమల్లు ,ప్రేమ్, రాయుడు, నార్ల రమేష్ లు పాల్గొన్నారు.

# జెపిఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి...

## – కట్టెబోయిన శ్రీనివాస్



**గార్ల, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** జూనియర్ పంచాయితీ కార్యదర్శుల (జెపిఎస్) న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జెపిఎస్ లు చేస్తున్న నిరవదిక సమ్మె రెండవ రోజున సిపిఐ గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి సమ్మెలో కూర్చోవడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగులరైజ్ చేయాలని కోరారు.నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా కలపాలని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు.సీనియర్ అసిస్టెంట్లకు ఇచ్చే పేస్కేల్ ను జెపిఎస్ లకు ఇవ్వాలని,మహిళా ఉద్యోగులకు ఆరు నెలలు మెటర్నటీ సెలువలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమ్మెకు భారత కమ్యునిస్టు పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,మాగం లోకేష్,వీరన్న, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి.



**మరిపెడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** మండలంలో ని ఎల్లంపెట, దంట్లకుంట తండ పంచాయతీలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్మాలని కోరారు. రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని, ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్,ఎంపీటీసీ పోరం అధ్యక్షులు రఘురాం,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కాలు నాయక్,ఎమ్మార్వో రాంప్రసాద్ ఏపీఎం రాములు,సర్పంచ్ భరత్, ఎంపీటీసీ సభ్యులు జిక్కి నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మునేశ్, గ్రామ ముఖ్య నాయకులు ఐకెపి, వెలుగు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మే 7న హైదరాబాద్‌లో జరుగు తెలంగాణ భరోసా సభకు వేలాదిగా తరలి రండి

## – బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు

**మరిపెడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** మే 7న, హైదరాబాద్ లో జరుగు తెలంగాణ భరోసా సభ కు వేలాది గా తరలి రావాలని బిఎస్పీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలొ బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు ముఖ్యఅతిధిగా పాల్గొని మే 7న,జరిగే భారీ భహిరంగ సభ గోడ పత్రికలు మరియు కర పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆంకాంక్షలను నెరవేర్చడం కోసం బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి సోదరి మాయావతి 36మంది బిఎస్పీ ఎంపీ లతో లోక్ సభ లో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మద్దతు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.1300 అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఇప్పుడు కేవలం ఒఇఖ కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తుంది అని ఆయన ఆరోపించారు. లీక్ లు, స్కామ్ లు, అవినీతి, మోసాలతో విసిగి వేసారిన తెలంగాణ



ప్రజలకు భరోసా కల్పించేందుకు మాయావతి వస్తున్నారని ఆయన తెలిపారు.ఈ సభ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బహుజనులు స్వచ్ఛందంగా తొవ్వ ఖర్చు, బువ్వ ఖర్చు ఎవరికి వారే ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలొ బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ కోశాధికారి కొండ్రు పరశురాములు, బిఎస్పీ కార్మిక విభాగం మండల అధ్యక్షులు ఏడెల్లి అఖిల్,బిఎస్పీ మండల నాయకులు బొప్పని రంజిత్, నందిపాటి రాజేష్, నాయకులు గుగులోత్ మంగ్యా, రామదాస్, వీరన్న, పర్శబోయిన సైదులు, గంధశిరి వెంకన్న, బానోత్ మహేందర్, లాలు, గుగులోత్ బాల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో 2 రోజుల శిక్షణ తరగతులు ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో విద్య వైజ్ఞానిక జిల్లా స్థాయి రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్ హాజరయ్యారు. సభా వేదికగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్ అన్నారు. కార్పొరేట్ స్కూల్ కాలేజీల్లో చదివే విద్యార్థులు ఏ చిన్న కష్టానికి ఓర్చుకోలేరని గవర్నమెంట్ కాలేజీలో చదువుకునే విద్యార్థులు ఏ కష్టం వచ్చినా తట్టుకొని నిలబడతారని సమాజం పట్ల ఎలా నడుచుకోవాలో తెలుసుకొని దానిని సాధ్యం అయ్యే వరకు నిలబడతారని ప్రభుత్వ కాలేజీ పిల్లలను ఉద్దేశించి



వ్యాఖ్యానించారు ప్రజల్లో నాటుకపోయిన మూఢనమ్మకాలు అసమానతలను తొలగించాలన్నారు. విద్యార్థులు సృజనాత్మకతను నైపుణ్యతను పెంపొందించుకుంటే ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. ఈ శిక్షణ తరగతులలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రకాష్, జిల్లా బాధ్యులు సాయి కుమార్,వీరబాబు, మధు విద్యార్థులు పాల్గొన్నారు.

# కులాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి లక్ష్యం

**గార్ల, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** దేశాన్ని కార్పోరేట్ సంస్థలకు అమ్మిన బిజేపి ప్రభుత్వం దోచుకోవతనికి ఏమి లేక ఓటమి భయంతొ దేశ ప్రజల మధ్య కుల మత వర్గ వర్ణ చిచ్చు పెట్టి విభజించి గెలవాలని ప్రయత్నం



చేస్తోందని జాతీయ శ్రీ శక్తి అవార్డ్ గ్రహీత సంసద్ బేగం అన్నారు .స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారంనాడు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్త ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేయడం మీవల్ల కాదని దేశంలో ఏ మైనార్టీ ముస్లింను తాకలెరని దేశానికి నేటి వరకు అన్ని మతాలను గౌరవించి శాంతి యుతంగా పాలించింది ఒక కాంగ్రెస్స్ పార్టీ అని రానున్న ఎన్నికల్లో బిజెపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు ఈ సమావేశంలో లో గార్ల మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ ఎంపీటీసీ వెంకట్ లాల్ గారు జవహర్ లాల్ నెహ్రూ గారు జెన్నయ గారు మైనార్టీ సెల్ మండల కాంగ్రెస్ నాయకులు హకీమ్, పటేల్ , మహిళా నాయకులు బాణోత్ కమల, మెరుగు వినోద, ధీకొండ రాము, విఠల్ ,పళ్ళ నర్సయ్య, భీముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి వేదికలుగా అంగన్వాడి కేంద్రాలు....

## – ఐసిడిఎస్ సీడీపీఓ శిరీష

**మరిపెడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** మరిపెడ మండలం ఎల్లంపేట సెక్టార్ పరిధిలోని ఉమ్మడి వీరారం జీపీ పరిధిలో అంగన్వాడి సెంటర్స్ అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శిరీష మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం జరిగిన ప్రీస్కూల్ సిలబస్ లోని పాటలు, కథలు,




సంభాషణలు,మంచి అలవాట్లు, సంసిద్ద, సృజనాత్మకత అంశాలు, వంటివి సిలబస్ లోని ప్రతి ఆక్టివిటీ పిల్లల శారీరక, మానసిక, సామాజిక, మేధోవికాస అభివృద్ధి జరుగుతాయని ఐదు సంవత్సరములలోపు పిల్లల అభివృద్ధి దశలు 80% వృద్ధి చెందుతాయనితెలిపారు.అంగన్వాడి సెంటర్లు పిల్లల మెరుగైన అభివృద్ధికి పునాదిగా అనేక రకాల సేవలు అందిస్తున్నామని ప్రాథమిక విద్యకు పంపడానికి ముందుగా పూర్వ ప్రాథమిక విద్యను అందించి పిల్లలను ప్రాథమిక స్కూలుకు తయారు చేస్తామని అమే వివరించారు. ఇటువంటి అనేక రకాలైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట సెక్టార్ సూపెర్వైసోర్ శ్రీలత, గ్రామ పెద్దలు నారాయణ, అంగన్వాడి టీచర్స్ కవిత, శ్రీవాణి, లక్ష్మి, హీరా,పద్మావతి, సుజాత , ఆయా వెంకటమ్మ , ప్రీ స్కూల్ పిల్లలు, పేరెంట్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి

## తహసిల్దార్ కు పిఓడబ్ల్యు, పివైఎల్ బృందం వినతి

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యవసర సరుకులు పేద ప్రజలకు ఉచితంగా అందించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ )ఆధ్వర్యంలో శనివారం తిరుమలాయ పాలెం మండల తహశీల్దార్ డి పుల్లయ్య కు ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రవాన్ని ఉద్దేశించి ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి టీ ఝాన్సీ లక్ష్మి, పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజిని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారం లోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించిందని, భూములు, ఇల్ల స్థలాలు, కొలువులు, ఇండ్లు,రేషన్ కార్డులు వస్తాయని ప్రజలు ఆశించారని కానీ ఆచరణలో జరిగింది ఒరిగింది ఏమీ లేదని, ఇది మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని తేలిపోయిందని విమర్శించారు. మూలగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా 400 రూపాయలున్న గ్యాస్ సిలిండర్ను 1200 రూపాయల వరకు పెంచి సబ్సిడీ ఎత్తేసారని, మోడీ ప్రభుత్వం కాకులను కొట్టి గద్దలకేసినట్లుగా పేదోళ్ల నోళ్లు కొట్టి అతిపెద్ద కుబేరులైన అదాని,అంబానీ లకేమో లక్షల కోట్లు దో చిపెడుతుందని ఆమె విమర్శించారు. రేషన్



ద్వారా గోధుమలు, పంచదార, పప్పు,నూనె తదితర సరుకులు ఇచ్చేవారని నేడు వాటిని కెసిఆర్ పాలనలో వాటిని బంద్ పెట్టడం అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరికి కేవలం 5 కేజీల బియ్యం అవి కూడా ఎఫ్సిఐ గోదాముల్లో ముక్తి పురుగు పట్టినవి ప్రజల ముఖాన పోస్తున్నారని, రుచిపచి లేని అన్నం తినలేక వాటిని కోళ్లకు, పశువులకు పెడుతున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ను సగం సబ్సిడీతో ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ నాయకులు గోకినేపల్లి సరోజిని, డివిజన్ నాయకులు పోలేబోయిన కల్పన, పీ వై ఎల్ మండల నాయకులు గోకినేపల్లి బోస్ , జగరాజు తదితరులు పాల్గొన్నారు

# పంచాయితీ కార్యదర్శు ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా డిమాండ్

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** సి పీ ఐ ఎం ఎల్ ప్రజాపంథా, భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టీ యు )తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ తిరుమలాయపాలెం మండల కమిటీలు ప్రతినిధి వర్గం ధర్నా చేస్తున్న గ్రామ శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలియజేయడం జరిగింది. తెట్టెలపాడు సర్పంచ్ పుసులూరి మంజుల, తిమ్మక్క పేట సర్పంచ్ చుంచు రాములు గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులకు ఐదు వేల రూపాయలు నగదునుఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తిరుమలాయపాలెం



మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణరాష్ట్రంలో పని చేస్తున్న గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేసి, వారిని విముక్తి చేసి తక్షణమే వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జె పి ఎస్ కార్యదర్శుల క్యాడర్ స్ట్రీం నీ నిర్ధారించి ప్రకటించాలనీ, సి పీ ఎస్ పెన్షన్ స్కెమ్ ను రద్దుచేసి ఓ పి ఎస్ అద్దతనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గొడుగు విజయ్, కత్తుల బిక్షం,టి రమేష్,మీగడ సైదులు, చిర్రా కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను నిండా ముంచిన విత్తనాల కంపెనీ ఆర్గనైజర్

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మండల పరిధిలో జింకలగూడెం పాతర్లపాడు సుబ్లేడు చంద్ర తండా మేడిదపల్లి పలు గ్రామాలకు చెందిన రైతులు సుమారు 50 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. ఈ పంటను చింతకాని మండలం రామకృష్ణపురం గ్రామానికి చెందిన యు పి ఎల్ మొక్కజొన్న విత్తనాల కంపెనీకి చెందిన ఆర్గనైజర్ హనుమంతరావు అనే వ్యక్తి మొక్కజొన్న విత్తనాలు ఇప్పించి రైతులతో మొక్కజొన్న పంటను సాగు చేయడం జరిగింది మొక్కజొన్న పంటను సాగు చేసిన రైతులకు ఎకరానికి నలభై క్వింటాల నుంచి



యాభై క్వింటాలు సాగు వస్తుంది అని చెప్పి రైతులతో చెప్పడంతో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేయగా కానీ పంట దిగుబడి ఎకరానికి పదిహేను .నుంచి పద్దెనిమిది క్వింటాలు. మాత్రమే వచ్చింది . వచ్చిన పంటను సైతం. ఒక్క పైసా కూడా రైతులకు ఇవ్వకుండా తొలుకుపోయాడు. డబ్బులు అడిగితే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రైతులకి న్యాయం చేయాలని ఎండి. సైదా అనే రైతు మిగతా రైతుల సహాయంతో తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.